అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 02 మార్చి 2024 పేజీలు : 04

# తటస్థులు, టిడిపి ఓటర్లే టార్గెట్



మోతుకపల్లిలో స్వాగతం పలుకుతున్న దృశ్యం

## - కలుద్దాం - కలుపుకుపోదాంకు అనూహ్య స్పందన



వృద్ధురాలి యోగక్షేమాలు విచారిస్తున్న వేణురెడ్డి



**హిందూపురం, మార్చి 1 ప్రభాతవార్త**

తొలిసారిగా కలుద్దాం - కలుపుకుపోదాం పేరుతో వైసిపి ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి చేపట్టిన కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ఇప్పటికే చిలమత్తూరు. లేపాక్షి, హిందూపురం మండలాలతో పాటు పట్టణంలో కూడా పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. క్షేత్రస్థాయిలో వైసిపిలో మౌనంగా అసంతృప్తిగా వున్న ద్వితీయశ్రేణి నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కరించడం, లేదా అవసరమైన చర్యలు తీసుకుంటుండడంతో వారు మరలా పార్టీలో యాక్టివేట్ అవుతుండడం పార్టీలో కొత్త జోష్ నింపుతోంది. అంతేకాకుండా టిడిపి ఓటర్లను కూడా టార్గెట్ చేసుకున్న వేణురెడ్డి తన మిత్రులు, సన్నిహితులు, బంధు వర్గం ద్వారా ఆ ఓటర్లను వైసిపి వైపు ఆకర్షితులయ్యేలా వ్యూహాత్మక ఎత్తుగడలు అనుసరిస్తున్నారు. ఏ పార్టీకి చెందిన స్వింగ్ ఓటర్లపై కూడా ఫోకస్ పెడుతూ 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు గెలుస్తున్నప్పటికి హిందూపురం అభివృద్ధి చెందలేదని గుర్తు చేస్తూ మరోసారి జగనన్న సిఎం కానున్నారని, ఈ సారి వైసిపిని హిందూపురంలో గెలిపించాలని కోరుతున్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా పర్యటనలు చేస్తూ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా వుండేలా ఉత్తేజపరుస్తున్నారు. ముఖ్యంగా స్థానిక పార్టీ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికారులతో కలిసి పర్యటన చేస్తున్న సమయంలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, మౌళిక సదుపాయాల కల్పనలో అక్కడికక్కడే వీలైనంతవరకు తీర్చే విధంగా చర్యలు తీసుకుంటూ వుండడంతో ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తోంది. ఈ క్రమంలోనే పట్టణంలోని మోతుకపల్లిలో శుక్రవారం ఆయన పర్యటించారు. స్థానిక కౌన్సిలర్ మారుతిరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సువర్ణమ్మ, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల మద్దతు కోరారు. మంచినీటి సమస్యపై మహిళలు ఫిర్యాదు చేయగా వేణురెడ్డి సన్నిహితుడైన రామ్‌మోహన్‌రెడ్డి ముందుకొచ్చి తన సొంత జాగా రెండు సెంట్లలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కౌన్సిలర్ మారుతిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా మంచినీటిని అందిస్తామని తెలిపారు. అదేవిధంగా డ్రైనేజీలు, ఇతర సమస్యలు, కొత్త పెన్షన్లు, తదితర వాటిపై కొందరు విన్నవించడంతో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సచివాలయం సెక్రటరీలు, మున్సిపల్ శానిటరీ ఉద్యోగులకు వేణురెడ్డి సూచించారు.




# టిడిపి టికెట్ల ప్రకటనపై భగ్గుమంటున్న తెలుగు తమ్ముళ్లు

## - పెనుకొండ, మడకశిర అభ్యర్థిత్వాలు మార్చాలని ఒత్తిడి - శింగనమలలో సహకరించమంటున్న నేతలు

**అనంతపురం, మార్చి 1 ప్రభాతవార్త బ్యూరో**

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున బరిలో దిగనున్న అభ్యర్థులను ప్రకటించిన తర్వాత ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో తెలుగుతమ్ముళ్ల అసంతృప్తులు వీడటం లేదు. నేతలు అలకపాన్పులు కొనసాగుతుంటే వారి మద్దతు దారులు అనుచరులు వివిధ రూపాల్లో అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇతర ముఖ్య నేతలు స్వయంగా బుజ్జగించినా టిడిపి నేతల్లో అసంతృప్తులు వీడక పోవడం ఒక ఎత్తైతే. వారి మద్దతు దారులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ప్రధానంగా ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో పెనుకొండ, మడకశిర, శింగనమల నియోజకవర్గాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. పెనుకొండ, మడకశిర శాసనసభ స్థానాల్లో ఇప్పుడు ప్రకటించిన అభ్యర్థులను మార్చాలని కూడా పార్టీ అధిష్టానంపై ఒత్తిడి కొనసాగుతోంద. వీళ్లని కొనసాగిస్తే ఎన్నికల్లో చేసేదేమీ లేదని తెలుగు తమ్ముళ్లు హెచ్చరికలు కూడా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి పెనుకొండ శాసనసభ స్థానాని ్న ఆశించారు. అదే స్థానాన్ని టిడిపి నాయకురాలు సవిత ఆదేశించారు. చాలా కాలం ను ంచి పె నుకొండ టిడిపి టికెట్ కోసం ఇటు బికె.పార్తసారథి, అటు సవిత నువ్వానేనా అన్న రీతిలో తెలుగుదేశం పార్టీ తరుపున పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేశారు. ఇద్దరికి భూ తగాదాలు కొనసాగుతూ వచ్చాయి. ఈ నేపథ్యంలో పెనుకొండ టికెట్టు సవితకు ఇస్తున్నట్లు పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ నేపథ్యంలో పెనుకొండలో పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. టిడిపి ఫ్లెక్సీలను, జెండాలను బికె మద్దతు దారులు కాల్చి వేశారు. ప్రస్తుం బికె.పార్థసారథి విజయవాడలోనే ఉండిపోయారు. బికె.పార్థసారధికి ఎంపిటికెట్ ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం యోచిస్తున్నప్పటికీ ఎ మ్మెల్యే టికెట్ కావానలి బికె.ఆశీస్తున్నారు. ఆ మేరకు పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నాడు. ఇదే సమయంలో పెనుకొండలోని బికె.పార్థసారధి నివాసం వద్ద, గత నాలుగైదు రోజుల నుంచి బికె మద్దతు దారులు, అనుచారుల సమావే అవుతూ ఎమ్మెల్యే టికెట్ బికె.పార్థసారధికి ఇవ్వాల్సిందేనంటు నినాదాలు చేస్తున్నారు. బికెకి టికెట్ ఇవ్వాల్సిందేనంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో మడకశిర నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గాల మ ధ్య గ్రూపులు కొనసాగుతూ వచ్చాయి. పచ్చగడ్డి వేస్తే భగ్గుమన్న రీతిలో గ్రూపు తాగాదాలు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో టిడిపి టికెట్‌ను శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి పార్టీ అధిష్టానానికి ప్రతిపాదించారు. ఆ మేరకు ఒతిళ్లు కూడా దిగి వచ్చాయి. అయితే పార్టీ అధిష్టాన వర్గం మ డకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుమారుడు డాక్టర్ సునీల్‌కు టికెట్ కేటాయించింది. మొదటి నుంచి మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఎంతో కష్ట పడటంతోపాటు ఆర్థికంగా నష్టపోయానని, తాము ప్రతిపాదించిన వారికి టికెట్టు ఇవ్వకపోతే ఎలా అంటే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తీవ్ర అసంతృప్తితో ఉత న్నట్లు తెలుస్తోంది. గత రెండు మూడు రోజులుగా మడకశిర టిడిపి అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కు కేటాయించడాన్ని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మద్దతుదారులైన పలువురు నాయకులు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు. రోజు ఎవరో ఒకరు రాజీనామా చేయడం అక్కడ చర్చనీయాంశంగామారింది. ఇదే విధంగా శింగనమలలో కూడా తయారైంది. శింగనమల నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ బండారు శ్రావణి, టిడిపి శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడుల మధ్య గ్రూపు తగాదాలు కొనసాగుతతూ వచ్చాయి. వారు వేర్వేరు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు. గత ఎన్నికల్లో బండారు శ్రావణిశ్రీ టిడిపి తరువాత ఓడిపోయింది. ఆ తర్వాత శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతూ వచ్చాంది. పార్టీలోకి కాలుపుకోకపో శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలను తప్పించి ద్విసభ్య కమిటీ పేరుతో ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డిలను పార్టీ అధిష్టాన వర్గం నియమించింది. ఈ నియామకం తర్వాత బండారు శ్రావణి వర్గం, ద్విసభ్య కమిటీ సభ్యులు

మిగతా 2లో...

# యాదృచ్ఛికమా.. అనంత ప్రతిష్ట తగ్గించే ప్రయత్నమా..?

## - వరుస ఘటనలపై సర్వత్రా సందేహాలు




నగరానికి నీటి సరఫరా అందించే మోటార్లు

**అనంతపురం సిటీ, మార్చి 1 ప్రభాతవార్త**

అనంతపురం నగరానికి నీటిని అందించే రెండు మోటార్లు కాలిపోవడం, డంపింగ్‌యార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడం యాదృచ్ఛికంగా జరిగాయా లేదంటే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రతిష్ట తగ్గించే కుట్రలు జరిగాయా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అనంతపురం నగరానికి నీటి సరఫరా అందించే ప్లాంట్‌లో మూడు మోటార్లు ఉండగా, గతంలో కొన్ని నెలల క్రితమే ఒక మోటారు చెడిపోగా అధికార యంత్రాంగం వాటి మరమ్మత్తును నిర్లక్ష్యం చేసిందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల రెండో మోటారు కూడా చెడిపోవడంతో నగరానికి నీటి సరఫరా జరగక తీవ్ర నీటి సమస్య నగర వాసులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. నెలల క్రితమే మోటారు చెడిపోయినా వాటి మరమ్మత్తును అధికారులు ఎందుకు జాప్యం చేశారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రత్యేకంగా ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో నీటి సరఫరా వ్యవస్థ కొనసాగుతోంది. అయినప్పటికీ వాటిని మరమ్మత్తు చేయించడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమస్య కొనసాగుతుండగానే చెత్తను వేసే డంపింగ్‌యార్డులో గురువారం రాత్రి ఉన్నఫలంగా పెద్ద ఎత్తున డంప్ఖ్‌యార్డు మొత్తం వ్యాపించడం అనుమానాలకు దారి తీస్తోంది. రాజీవ్ కాలనీ పంచాయితీ ఏర్పడి 40 ఏళ్లు అవుతోందని, డంపింగ్‌యార్డులో చిన్నచిన్న మంటలు వచ్చేవి తప్పా ఇంత పెద్ద ఎత్తున డంపింగ్‌యార్డు మొత్తం మంటలు రావడం తొలిసారి చూస్తున్నామని

మిగతా 4లో...

# బై జ్యూస్ ట్యాబుల రవాణా పేరుతో అక్రమ వసూళ్లు...!



**అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

బై జ్యూస్ ట్యాబులను పాఠశాలలకు సరఫరా చేయడానికి అయ్యే రవాణా ఖర్చులను ప్రభుత్వం చెల్లిస్తామని చెప్పింది. కానీ రెండు మండలాలకు ఎంఈవో-1గా పనిచేస్తున్న ఓ అధికారి ట్యాబుల రవాణా పేరుతో అక్రమ వసూళ్లకు తెరలేపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబులను జిల్లా కేంద్రానికి పంపించింది. అక్కడ నుంచి ఎంఈవోలు వారి వారి మండలాలకు స్వంత ఖర్చులతో తీసుకెళ్లి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీకు సరఫరా చేసి 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. రవాణా ఖర్చులను సమగ్రశిక్ష నుంచి చెల్లిస్తామని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా చెప్పింది. కానీ జిల్లాలోని ఓ నియోజకవర్గంలో రెండు మండలాలకు ఎంఈవో-1గా పనిచేస్తున్న ఓ అధికారి తన రెండు మండలాల్లోని హైస్కూల్స్, యూపీ స్కూల్స్, మోడల్‌స్కూల్, కేజీబీవీ ల నుంచి ట్యాబుల రవాణా పేరుతో అక్రమ వసూళ్లకు తెర లేపినట్లు ఆ మండలాల్లోని పలువురు టీచర్లు చర్చించుకుంటున్నారు. ఒక్కొక్క పాఠశాల నుంచి రూ.500లు

**- మధ్య వర్తులుగా వ్యవహరించిన ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలు**
**- తాము ఎందుకు ఇవ్వాలని వ్యతిరేకించిన పలువురు హెచ్‌ఎంలు**
**- ఇదీ రెండు మండలాల ఓ ఎంఈవో-I తీరు**
**- అక్రమ వసూళ్లపై విచారణకు ఆదేశించిన అనంతపురం డీఈవో**

చొప్పున వసూళ్లు చేయడానికి తన ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలను ఆయా పాఠశాలలకు పంపించి మరీ వసూళ్లు చేసినట్లు పలువురు హెచ్‌ఎంలే ఆరోపిస్తున్నారు. ట్యాబుల రవాణా ఖర్చులను ప్రభుత్వం చెల్లిస్తుంది కదా? మరీ మా నుంచి ఎందుకు వసూళ్లు చేస్తున్నారని పలువురు హెచ్‌ఎంలు ఆ అధికారిని ప్రశ్నించినట్లు తెలిసింది. అయినా కూడా ఆ అధికారి వెనక్కి తగ్గకుండా వసూళ్లను వ్యతిరేకించిన హెచ్‌ఎంలపై తీవ్ర ఒత్తిడి చేయించి వసూళ్లు చేసినట్లు ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. మొత్తం మీద ఆ అధికారి తన పరిధిలోని రెండు మండలాల్లోని అన్ని ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్స్, కేజీబీవీల నుంచి దాదాపు రూ.పది వేలకు పైగా వసూళ్ల చేసినట్లు పలువురు హెచ్‌ఎంలు, టీచర్లు ఆరోపిస్తున్నారు. అయితే దీనిపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూద్దాం.

అక్రమ వసూళ్లపై విచారణకు ఆదేశించిన డీఈవో ... మిగతా 4 లో...

# అర్హులైన పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయాలి

## - జిల్లా కలె క్టర్ పి.అరుణ్‌బాబు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తి, మార్చి 1 ప్రభాతవార్త**

జిల్లాలో అర్హులైన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రుణాలు మంజూరు చేయాలని, అలాగే సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించిన పూరిత సమాచారాన్ని సర్వే అం డ్ సపోర్టు మొబైల్‌యాప్‌లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ చాంద్‌బాషా, అగ్నిమాపక, విపత్తు నివారణ అధికారి శంకర్‌రెడ్డి, పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ మహబూబ్‌బాషా, ఏపిఎఫ్‌సి బ్రాంచ్ మేనేజర్ మహేష్, క ఆలుష్య నియంత్రణ శాఖ అధికారి కిషోర్, డిక్కీ జోనల్ ప్రెసిడెంట్ కోల వెంకటరమణ, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ పరిశ్రమలు, యూనిట్ల స్థాపన కొరకు అర్హులై దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సంబంధిత బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తికు సంబంధించి విశ్వకర్మ లబ్దిదారుల ఆన్‌లైన్ జాబితాను మూడు రోజుల్లోగా తనకు సమర్పించానలి, జిల్లాలో ఉన్న పరిశ్రమలను ఆకస్మికంగా తనిఖీ చేసి వాటి పనిపతీరును గుర్తించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎంఎస్ఇఎంఈ ఫార్మాలైజేషన్ ప్రక్రియలో పరిశ్రమల శాఖ, విభాగం, బ్యాంకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఎపిటిఎఫ్ ధర్నాకు మద్దతు ఇచ్చిన అమిలినేని సురేంద్రబాబు

## - ఏపిటిఎఫ్ నూతన భవనాన్ని పూర్తి చేస్తామని హామీ



మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఉపాధ్యాయ సంఘం ఎపిటిఎఫ్ వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యల పట్ల నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంకు కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మీ ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు మా టిడిపి నేత లోకేష్‌బాబు టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పరిష్కరించడానికి సిద్ధంగా ఉ న్నారని, నియోజకవర్గం తరపున భవిష్యత్‌లో మా మద్దతు కూడా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ భవనం నిర్మాణంలో అసంపూర్ణంగా ఉన్న విషయం ఉపాధ్యాయులు మా దృష్టికి తెచ్చారని, వీలు అయినంత త్వరగా భవనం పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ పిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య, జిల్లా కార్యదర్శి బి.చెన్నకేశవ, రాష్ట్ర కౌన్సిలర్ తిప్పేస్వామి,

మిగతా 4 లో...

# ఎన్నికల కోసం అన్ని విధాలా సన్నద్ధం

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 1 ప్రభాతవార్త**

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఫామ్‌ల తొలగింపులు, ఎఫిక్‌కార్డుల ముద్రణ, పంపిణీ స్థితి, శిక్షణా కార్యక్రమాలు ఫిర్యాదులు, ప్రతికూల వార్తలు, డిఈఎంపి, జిల్లా కంట్రోల్ రూమ్, సోషల్ మీడియా సెల్ ఏర్పాటు ఫిర్యాదు, నివేదిక నిర్వహణ వ్యవస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల నుండి జిల్లా నోడల్ అధికారుల నియామకం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా సమీక్ష నిర్వహించారు.

అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆంఒ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 కోసం అన్ని విధాలా సన్నద్ధంగా వున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అన్ని కార ్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఓటరు చేర్పులు, మార్పులు, తొలగింపులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులన్నింటిని దాదాపు పరిష్కరించామన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. వచ్చే వారంలో బిఎల్ఒలు, మిగిలిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు అందించిన ఫిర్యాదులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతోందన్నారు. జిల్లాలో కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల కోసం నోడల్ అధికారులను నియమించామన్నారు. జిల్లాలో ఎన్నికల కోసం అన్ని విధాల సన్నద్ధం కావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఆర్డీఒలు జి.వెంకటేష్, వి.శ్రీనివాసులురెడ్డి, రాణిసుస్మిత, ఈఆర్ఒలు శిరీష, రాంభూపాల్‌రెడ్డి, కరుణకుమారి, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో కాంగ్రెస్ నేతల హడావిడి





స్వాగతం పలుకుతున్న దృశ్యాలు

**అనంతపురం, మార్చి 1 ప్రభాతవార్త బ్యూరో**

తిరుపతిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సభలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి ముఖ్య అతిథిగా ఈ సభలో పాల్గొనేందుకు వచ్చిన సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, సిడబ్ల్యూసి మెంబెర్ నీలకంఠాపురం రఘువీరా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ తదితరులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సభకు జిల్లా నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## - మొదటి రోజు 609 మంది విద్యార్థులు గైర్హాజరు - పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 58 కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన పరీక్షలకు 22,920 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా అందులో 22,311 మంది హాజరైయ్యారు. మిగిలిన 609 మంది గైర్హాజరయ్యారని డీవీఈవో ఎం.వెంకటరమణ నాయక్ తెలిపారు. పరీక్షల్లో మాస్ కాఫీయింగ్ జరగకుండా జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్, డీవీఈవో 3, డిఈసి మెంబర్లు 4, ఫ్లయింగ్ స్క్వాడ్ 8, సిట్టింగ్ స్క్వాడ్ 2 కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులకు బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు, త్రాగునీరు, మరుగుదొడ్ల వసతులను అధికారులు కల్పించారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ యం.గౌతమి నగరంలోని కెఎస్ఆర్, ఎస్ఎస్‌బిఎన్‌లోని రెండు పరీక్షల కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.



పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ యం.గౌతమి

02ATP27_02ATP27.qxd 01-03-2024 PM 11:36 Page 1



## సిపిఎస్ వద్దు జిపిఎస్ అసలే వద్దు

**- పాత పెన్షన్ విధానం అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోండి**

**- ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ డిమాండ్**

శెట్టూరు, మార్చి 1 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ మండల శాఖ నేతలు

ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారానికై ఏపిటిఎఫ్ ఉమ్మడి కళ్యాణదుర్గం జోన్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పాత తాలూకా కేంద్రం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ పక్షాన 25 మంది ఏపిటిఎఫ్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ టి.కృష్ణ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పాత పెన్షన్ విధానం వారంలో అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలు అయినా పాత పెన్షన్ విధానం హామీ మరచి ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలిగించే జిపిఎస్ విధానాన్ని తీసుకురావడం పట్ల ఏపిటిఎఫ్ శెట్టూరు మ ండల శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన కరువు భత్యం ఊసేలేదని, పెండింగ్ మెడికల్ బిల్లులు పెండింగ్ బకాయిలు సత్వరమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఈరన్న, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రవి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు విజయ్‌కుమార్, మురళీలు నాయకులు ఎర్రిస్వామి, బషీర్, శివప్ప, శ్రీనివాసులు, చార్లెస్, మల్లికార్జున, వీరభద్ర, పాపావలి, నగేష్, చంద్రశేఖర్, మధుసూధన్, మంజునాథ్, నాగరాజు, సంపత్‌కుమార్, సిద్దగంగప్ప, మంజునాథ్, దాదాఖలందర్, మహిళా ఏపిటిఎఫ్ కార్యకర్తలు ఈశ్వరమ్మ, సునీతమ్మ, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## చెలిమేపల్లిలో జగనన్నఆరోగ్య సురక్ష-2

బ్రహ్మసముద్రం మార్చి01 ప్రభాతవార్త,



వైద్యం అందిస్తున్న దృశ్యం

మండలంలోని వేపులపర్తి-2 సచివాలయం చెలిమేపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను పంఛాయితీ కార్యదర్శి సత్యమ్మ అద్వర్యంలో డాక్టర్ అల్తాఫ్,రాధారాణి,దామోదర్ వైద్యసిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యం అందించారు.ప్రజలకు బీపి,షుగర్ టెస్టులుచేసి తగిన మందులు అందించి మెరుగైన వైద్యం అవసరమున్నవారిని రెఫర్‌చేశారు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలు ఉన్న ఊరిలోనే తగిన వైద్యం అందించి అవసరమైన మందులు అందించిన ప్రభుత్వంకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంభానికి 5వేలు ఆర్ధికసాయం అందించిన తెదేపా నాయకులు

బ్రహ్మసముద్రం మార్చి 01 ప్రభాతవార్త,



అర్ధికసాయం అందిస్తున్న తెదేపా నాయకులు

మండలంలోని సంతే కొండాపురం గ్రామానికి చెందిన బోయ గంగమ్మ అనారోగ్యంలో అకస్మాత్తుగా మృతిచెందిన విషయం తెలుసుకొన్న సర్పంచ్ భర్త వనితా మల్లికార్జున తెలుగుదేశం కార్యకర్తలతో కలిసి మృతురాలి కటుంభ సభ్యులకు చంద్రన్న స్పూర్తితో ఉమాఅన్న అర్ధికసాయంకింద మృతురాలి కుటుంభంకు 5వేలు అర్ధికసాయం అందించి కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా తోడుగావుంటూ వారి బాగోగులు చూసుకోవడంలో తెలుగుదేశంపార్టి ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్ జ్-1 అంకేఓబుళేషు,మాజి సర్పంచ్ఎర్రిస్వామి,మాజి ఉపసర్పం చ్ నల్లమల్ల,శీనప్ప,చన్నమల్ల, ఎర్రిస్వామి,ధనంజి,బిఆర్ లింగన్న,చన్నమల్ల, లక్ష్మన్న,తలారి శ్రీరాములు,తదితరులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి....

బొమ్మనహాళ్, మార్చి 01 ప్రభాతవార్త:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి కుమార్ రాజు, గీతబార్గవిలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని లింగదహాళ్ గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోపాటు దోమల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకే విధంగా వృథా నీటిని ఇంకుడు గుంతలలో పోయాలని, వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని, కిటికిలకు వైర్ మేష్ వేయించుకోవాలన్నారు. దోమతెరలు వాడాలని తదితర వాటిపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో బ్లీచింగ్ ఫౌడర్‌ను చెల్లించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు లత, నాగరాజు, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఎర్రమ్మ, ఆశలు గంగమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి...



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

గుమ్మఘట్ట, మార్చి 01 ప్రభాతవార్త: మండలంలోని గలగల గ్రామంలో వివాహ(రిసెప్షన్) కార్యక్రమానికి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, రాళ్ల తిమ్మారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు, వైసిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రిప్ వైర్లు కాల్చిన గుర్తు తెలియని వ్యక్తులు

బెలుగుప్ప, మార్చి 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని శ్రీరంగపురంలో పాండురంగ రెడ్డి అనే రైతు ఫిబ్రవరి 29న రాత్రి 10 గంటల ప్రాంతంలో మిద్దెపై ఉన్న 31 కట్టలు డ్రిప్‌వైర్లను కాలా్చరని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ డ్రిప్‌పైపులు కాలిపోవడం ద్వారా రైతుకు దాదాపు 1.50 లక్షలు నష్ట వాటిల్లిందని, దీనిపై విచారణ చేయించి మాకు న్యాయం జరిగేలా చూడాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## సంకల్పతరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ

కుందుర్పి, మార్చి 1 ప్రభాతవార్త



మొక్కలను పంపిణీ చేస్తున్న దృశ్యం

సంకల్ప తరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. దాదాపు 15వేల మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంకల్ప తరు ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా కోఆర్డినేటర్ వి.రమేష్, కుసుమ గిరి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ డైరెక్టర్లు మెంబెర్స్ ఎస్‌కె సుదర్శన్‌రెడ్డి, ఎంవి లక్ష్మీపతి, మురళీ, సిఎస్‌సి ప్రతినిధుల డీయం నరసింహమూర్తి, రైతులు, ఎర్రిస్వామి, పవన్, రాజ్‌కుమార్, భాష, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెదేపాలో 20కుటుంబాలు చేరిక....

రాయదుర్గం, మార్చి 01 ప్రభాతవార్త:



పార్టీలలో చేరుతున్న వారికి తెదేపా కండువా వేసి ఆహ్వానిస్తున్న కాలవ శ్రీనివాసులు

నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలోని క్రిష్ణాపురం గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సీపీ పార్టీలోని 20కుటుంబాలు వైసీపీని వీడి తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పార్టీలో చేరిన వారికి కండువా వేసి సాధారంగా హ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మహిళలు, యుత కోరుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో యువత ముందుండి అఖండ మెజార్టీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్ మండల కన్వీనర్ చలపతి, నాయకులు గోవిందు, రామాంజినేయులు, యోగి, లక్ష్మన్న, దివాకర్, జయసింహ, శరత్‌బాబు, హనుమవతు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాదీనం...

డి.హీరేహాళ్, మార్చి 01 ప్రభాతవార్త:



స్వాదీనం చేసుకున్న మద్యంను చూపుతున్న ఎస్సై

మండల పరిధిలోని కూడ్లూరు గ్రామ సమీపంలో గొడిశెలపల్లి గ్రామానికి చెందిన పరమేష్ అనే వ్యక్తి వద్ద నుండి కర్ణాటక మద్యం 30టెట్రా ప్యాకెట్లను స్వాదీనం చేసుకొని అతని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. అలాగే సోమలాపురం చెక్‌పోస్టు వద్ద ఉన్న హడగలి గ్రామానికి చెందిన కురుబ చంద్రప్ప అనే వ్యక్తి వద్ద నుండి కర్ణాటకకు చెందిన 96టెట్రా ప్యాకెట్లను(90ఎంఎల్), మోటర్ సైకిల్‌ను స్వాదీనం చేసుకొని అతనిపై కేసునమోదు చేసి మోటర్ సైకిల్‌ను సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక నుండి మద్యం తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నేడు మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంబించనున్న కాలవ

డి.హీరేహాళ్, మార్చి 01 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామంలో శనివారం ఉదయం 8గంటలకు రాయదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పర్యటిస్తున్నట్లు మండల కన్వీనర్ హనుమంతరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా గ్రామంలోని ఆంజినేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంబిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటి సభ్యులు, అనుబంధ కమిటి సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వైసీపీ భారీ ఎత్తున బైక్ ర్యాలీ...

**మెట్టుకు బ్రహ్మరథం పట్టిన అభిమానులు..**

కణేకల్లు, మార్చి 01 ప్రభాతవార్త:



బైక్ ర్యాలీలో పాల్గొన్న మెట్టును సత్కరిస్తున్న మండల వైకాపా నాయకులు..

మండల కేంద్రంలో శుక్రవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, రాయదుర్గం వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కణేకల్లు క్రాస్ నుండి అభిమానులు పెద్ద సంఖ్యలో స్వాగతం ఫలికారు. ఎంపి అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అశేష జన సమూహం మధ్య డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి దిగువగేరి మీదుగా సంజయ్ నగర్, నేసేపేట, ప్రధాన వీధులగుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొనందుకు మొబైల్ చుట్టు పక్కల గ్రామాల నుండి వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కణేకల్లు మెయిన్ రోడ్ అంతా ఎటుచూసినా వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ జెండాలతో రెపరెపలాడాయి. ప్రజలకు అభివందనం తెలుపుతూ చేతుల ఊపుతూ ర్యాలీ ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఏడిసిసి బ్యాంక్ ఛైర్మన్ పామిడి వీరాంజినేయులు, రాయదుర్గం మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఉషారాణి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ ఎంద్రకాయల వంద్రప్ప, ఏవన్ కాంట్రాక్టర్ జయరామిరెడ్డి, మాజీ ఎంపిపి ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, కన్వీనర్ ఆలూరు చిక్కన్న, కేశవరెడినడ, ఆదిసద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్కే బద్రీనాథ్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూదరుల అరెస్ట్ - రూ.25,100 స్వాధీనం

చిలమత్తూరు, మార్చి 1 ప్రభాతవార్త

మండలంలోని చేనేపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై శుక్రవారం దాడులు నిర్వహించి నలుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకుమ పోలీసులు దాడులు జరిపి జూదమాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 25,100 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పరీక్షా కేంద్రం మార్పుపై ఆగ్రహం

చిలమత్తూరు, మార్చి 1 ప్రభాతవార్త



ఆందోళన చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు స్కూల్‌కు 10వ తరగతి పరీక్షల నిర్వహణ కేంద్రం కేటాయింపుపై సిపిఎం, సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల గేటు ముందు రోడ్డుపై బైటాయించి పరీక్ష కేంద్రం మార్పును వ్యతిరేకిస్తూ నిరసన వ ్యక్తం చేశారు. హెచ్ఎం, డిఇఒ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వసతులు సమృద్ధిగా వున్న స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వదిలేసి ప్రైవేటు స్కూల్‌కు పరీక్షా కేంద్రం కేటాయింపు జరగాల్సిన అవసరం ఏంటని వారు ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని యదావిధిగా స్థానిక జెడ్‌పిహెచ్ స్కూల్‌కే 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రవీణ్, సిపిఐ నాయకులు వినోద్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

హిందూపురం టౌన్, మార్చి 1 ప్రభాతవార్త



చెక్కు అందచేస్తున్న దీపిక

పట్టణంలోని నింకంపల్లి నివాసి అబ్దుల్ రషీద్ అనే లబ్దిదారునికి శుక్రవారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక లక్ష రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందచేశారు. లబ్దిదారుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం

హిందూపురం టౌన్, మార్చి 1 ప్రభాతవార్త

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సన్ ఇనిస్టిట్యూట్ సౌజన్యంతో హిందూపురం పట్టణంలోని ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయం వద్ద శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు ఉచిత క్యాన ్సర్ నిర్ధారణపై శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ప్రభుత్వ పథకాల అమలు జగనన్నతోనే సాధ్యం

**- హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక**

లేపాక్షి, మార్చి 1 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న దీపిక

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంద శాతం అమలు చేయడం ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి దీపికా వేణు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చోళసముద్రం, బిసలమానేపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీపికావేణు గడపగడపకు వెళ్లి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా లేదా అని మహిళలతో అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందని వారికి వెంటనే దరఖాస్తు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర ్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సంపూర్ణంగా అమలు కావాలంటే అది వైఎస్ జగన్‌తోనే సాధ్యమన్నారు. మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని అందుకు ప్రతి ఒక్కరు వైసిపికి ఓటు వేయాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెంకటరత్నమ్మ, కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు ఆదినారాయణ, అశ్వర్థనారాయణ, మంజునాథ్, అగ్రిబోర్డు సభ్యులు ప్రభాకర్, ఉపసర్పంచు చంద్ర, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమిష్టిగా పని చేయండి

**- జిల్లా ఎస్.పి.ఎస్.వి.మాధవ రెడ్డి**


పుట్టపర్తి, మార్చి 01, ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, హాజరైన డిపిఓ సిబ్బంది

రాబోవుసార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని డిపిఓ సిబ్బంది సమిష్టిగా పని చేసి పోలీస్ సిబ్బందికి రావాల్సిన టిఎ, బడ్జెట్, ఇతర అలవెన్స్‌లు సకాలంలో అందేలా చూడాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఎస్పి ఛాంబర్ నందు డిపిఓ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, డిపిఓ సిబ్బందికి శాఖపరమైన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బందియొక్క పనితీరునుమెరుగు పరుచుకోవాలని ఎస్పి సూచించారు. సిబ్బంది యొక్క పనితీరు ఎంతో మెరుగు పరచుకొని బాగా పనిచేయాలని, డిపిఓ ఎఓగా అటాచ్‌మెంట్‌విధులు నిర్వహిస్తున్న సుజాతను డిజిపి పూర్తి బాధ్యతలు నిర్వర్తించేలా ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సిబ్బంది, ఎస్పి ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎఓ సుజాత, సూపరిటెండెంట్ సరస్వతి, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి భూమిపూజ



భూమిపూజ కార్యక్రమంలో పాల్గోన్న భక్తులు

పుట్టపర్తిరూరల్, మార్చి 01, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులైన చింతా దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రత్నాకరం కొండమరాజు పాల్గొనా ్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గుడి, బడి, నిర్మించడం, కాలువలు,చెరువులను నిర్మించడం వంటి కార్యక్రమాలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చెయ్యడం ద్వారా రానున్న తరాలకు ఆదర్శంగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమీటి సభ్యులు వేణుగోపాల్,శ్రీనివాసులు పాల్గోనగా విశిష్ట అతిధులుగా తలమర్ల హరికృష్ణ,జ్యోతిప్రసాద్,బాల గంగాధర్,పాల్గోన్నారు.

## సజావుగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కంబదూరు,మార్చి 1,ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షల్లో భాగంగా జరుగుతున్న ఇంటర్‌పరీక్షల్లో భాగంగా కంబదూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శుక్రవారం సజావుగా ప్రారంభమైనట్లు కళాశాలప్రిన్సిపల్ చిక్కబోమ్మన్న మీగియాకు తెలిపారు. 153 మంది విద్యార్థులకు గాను 150 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ముగ్గురు గైహాజరుఆయినట్లు ఆయన వెల్లడించారు.నేటి నుంచి కూడా ఇంటర్ ద్వితీయసంవత్సరంపరీక్షలు ప్రారంభంఅవుతాయని ఆయన చేప్పారు.

## అనంత తెలుగుదేశంలో ఆగని అలకలు, అంతృప్తులు

**మొదటిపేజి తరువాయి...** వేర్వేరుగా మొదటి రోజు వరకు పాలక పన్నీరు కార్యక్రమం. రాబోయే ఎన్నిల్లో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ తదితరులు ప్రయత్నం చే సినప్పటికీ చివరకు బండారు శ్రావణిశ్రీ పేరును అధజకారికంగా పార్టీ ప్రజకటించింది. దీంతో ద్విసభ్య కమిటీ సభ్యుల మద్దతు దారులు అనంతపురంలోని టిడిపి కార్యాలయంపై దాడిచేసి అద్దాలు పగలగొట్టడంతోపాటు పార్టీ కార్యాలయం వద్ద తమ న ఇరసనను తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఇతర నాయకులను బుజ్జగించినట్లు ద్విసభ్యకమిటీ సభ్యులనుకూడా పార్టీఅధినేత, చంద్రబాబు నాయుడు బుజ్జగించి పార్టీ కోసం పని చేయాలని గెలిచిన తర్వాత తగిన గుర్తింపు ఇస్తామని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలం నరసనాయుడు మ ద్దతు దారులు తమ అసంతృప్తిని వీడటం లేదు. శుక్రవారం టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ తమ మద్దతు దారులతో కలిసి టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డిని కలిసి తన గెలుపుకోసం సహకరించాలని అడిగినట్లు, ఇందుకు ముంటిమడుగు కేశవరెడ్డి, ఎలాంటి స్పష్టమైన హామీఇవ్వనట్లు తెలియవచ్చింది. ఈవిధంగా శింగనమల నియోజకవర్గంలోకూడా అలకపాన్పు కొనసాగడం చర్చనీయాంశంగా మారింది. కళ్యాణదుర్గం శాసనసభ స్థానం టికెట్‌ను ప్రముఖ వ్యాపార వేత్త అమిలినేని సురేంద్రబాబుకు కేటాయించారు. కళ్యాణదుర్గం టిడిపి టికెట్ కోసం కళ్యాణదుర్గం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయుడు కుటుంబం ఆశించింది. ఆ స్థానంలో ఇరువురు నేతల మధ్య గ్రూప్ తగాదాలు ఎక్కువ కావడంతో కొత్త వ్యక్త అయినా అమిలినేని సురేంద్రబాబు, టిడిపి అధిష్టాన వర్గం టికెట్ ఇచ్చింది. ఈ నేపథ ్యంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు అలకపాన్పు వీడటం లేదు. వారి మద్దతు దారులు సురేంద్రబాబు గెలుపుకోసం ముందుకొస్తున్నట్లు తెలుస్తోంది. హనుమంతరాయచౌదరి అనారోగ్యంతో బెంగుళూరు ఆసుపత్రిలో ఉన్నట్లు సమాచారం. కళ్యాణదుర్గం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, తమ అధినేత చంద్రబాబునాయుడులు కలిసి వచ్చిన తర్వాత ఏం చేయాలన్నది ఆలోచిస్తామన్నదిఓ నిర్ణయం తీసుకుంటానని చెబుతున్నట్లు సమాచారం. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి ఏతలు అలకపాన్పు ఉన్నారు.

**రాప్తాడులో మార్చి 4న చంద్రబాబు సభ ఉన్నట్లా లేనట్లా.. ?**

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కదలిరా పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా సభలు నిర్వహిస్తూ వచ్చారు. ఆ సభల ముగింపును రాప్తాడులో మార్చి 4వ తేదిన పెట్టాలని టిఇపి పార్టీ నాయకత్వం భావించింది. ఆ మేరకుమార్చి 4న సభ ఉంటుందని అందులో అనుకున్నారు. అయితే మార్చి 4న రాపా్తడులో కదిలిరా పేరుతో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వచిచ సభలు నిర్వహించేందుకు అంగీకరించేంఉదకు, పరిటాల కుటుంబంపైన వారి మద్దతు దారులు, పరిటాల కుటుంబం రాప్తాడు స్థానంతోపాటు ధర్మవరం టికెట్‌ను కూడా ఆశిస్తోంది. రాప్తాడు స్థానానికి మాజీ మంత్రి సునీత పేరును అధికారికంగా ప్రకటించారు. ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్ జ్‌గా ఉన్న పరిటాల శ్రీరామ్‌ను మొదటి జాబితాలో ప్రకటించలేదు. దీంతో పరిటాల కుటుంబం వారి మద్దతు దారులు అంపతృప్తితో ఉన్నారు. యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ ప్రత్యేకంగా యువనాయకుడు నారా లోకేష్‌ను విజయవాడలోనూ, హైదరావబాద్‌లోనూ కలిసి ధర్మవరం టికెట్ అడిగినట్లు తెలుస్తోంది. అయితే ధర్మవరం టికెట్ విషయంలో టిడిపి అదజష్టానం ను ంచి ఎలాంటిది రాకపోవడంతో రాప్తాడులో మార్చి 4న రా కదలిరా పేరుతో టిడిపి నాయకులు చంద్రబాబునాయుడు బహిరంగ సభ నిర్వహించేందుకు పరిటాల కుటుంబం ఆసక్తి చూపడం లేదని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీ అధిష్టాన వర్గం ఏం చర్యలు తీసుకుంటుందన్నది ఆసక్తి కరంగా ఉంది. సభను రాప్తాడులోనే నిర్వహిస్తారా, లేక ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## గురుకుల ప్రవేశాల గోడపత్రికలు విడుదల

కొత్తచెరువు, మార్చి 01, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థల, పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 2024-25 విద్యాసంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 5,6,7.8 తరగతులలో జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చేరుటకు డిఇఓ మీనాక్షి చేతుల మీదుగా గోడపత్రికలను విడుదల చేశారు. 1 మార్చి నుండి 31 మార్చి 2024లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, పూర్త వివరాల కొరకు వెబ్ సైట్‌ను సందర్శించాలని కోరారు. ఎపిఆర్ఎస్ సిఎటి 2024, 5వ తరగతికి అన్నిసీట్లలో, 6,7,8తరగతులకు, ఇంటర్,డిగ్రీ ప్రథమసంవత్సరం తదతర సీట్ల భర్తీకి ప్రవేశపరీక్ష ఏప్రిల్ 25వ తేది ఉంటుందన్నారు. మైనారిటీ గరుకుల పాఠశాలలు, మూడు మైనారిటీ జూనియర్ కళాశాలల్లో ప్రవేశ పరీక్ష లేకుండానే మే 1వ తేది నుండి నేరుగా ప్రవేశం కల్పించబడుతుందన్నారు. ఆంధ్రంప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చేపడుతున్న జగనన్న విద్యాకానుక, అమ్మ ఒడి మొదలైన పథకాలు పొందుటకు నిబంధనల మేరకు అర్ములన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి నాగరాజు, అబ్దుల్ మాలిక్, సిఎంఓ సూపరింటెండ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపురంలో గడగడపకు మన ప్రభుత్వం

బుక్కపట్నం, మార్చి 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ బోయ శాంతమ్మలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల వైసిపి కన్వీనర్ సుధాకర్ రెడ్డి, జడ్పిటిసిశ్రీలత గోవర్ధన్ రెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ హుస్సేన్, కృష్ణాపురం సచివాలయం, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుదాం అందరం సైనికులుగా పనిచేద్దాం

**- కదిరి నియోవర్గంలో మరోసారి వైసిపి జెండా ఎగురవేద్దాం**

**- మంత్రి పెద్దిరెడ్డి సమావేశానికి స్థలాన్ని పరిశీలిన**

**- మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు**

తనకల్లు, మార్చి 1, ప్రభాతవార్త:



సమావేశ స్థలాన్ని పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

కదిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ ఆదేశాల మేరకు ఈ నెల 3వ తేది ఆదివారం జరుగు వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి తనకల్లు మండలానికి వస్తున్నసందర్భంగా మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బైక్ భాస్కర్‌రెడ్డి తదితర వైసిపి నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డికి అన్నమయ్య జిల్లా చీకటిమానిపల్లి సమీపంలో నాయకులు అందరూ వెళ్ళి స్వాగతం పలికి అక్కడి నుండి బైక్ ర్యాలీతో పారిశ్రామికవేత్త ఎంజిరెడ్డి నిర్మించిన ధనకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించని అనంతరం పంక్షన్ హాల్‌కు చేరుకొని అక్కడ సమావేశంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్‌లు, సచివాలయ సిబ్బంది, మహిళులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి గ్రామాలనుండి పెద్దఎత్తున హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు భక్తవత్సల రెడ్డి, మబ్బు అశోక్ వర్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అగ్రి అడ్వైజరి కొండా మల్లికార్జున, నాగభూషణ్‌రెడ్డి, మహిళా కన్వీనర్‌లు విజయమ్మ, బాబు, ప్రశాంత్‌రెడ్డి, కొంకమర్ల ముస్తఫా, రెడ్డిపీరా, కొండా సుధాకర, గౌస్‌పీర తదితరులు పాల్గొన్నారు.

03ATP01_03ATP01.qxd 01-03-2024 PM 10:40 Page 1



# ఐదో తరగతి అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

**- బిసి రెసిడెనియల్ స్కూల్ కన్వీనర్ పిఎంకె సంగీత కుమారి**

**అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 సంవత్సరానికి ఐదో తరగతికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని కన్వీనర్ ప్రిన్సిపాల్, పిఎంకె సంగీత కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, సత్యసాయి జిల్లాలో 15 బిసి గురుకుల పాఠశాలలున్నాయని, ఏడు బాలికలకు, ఎనిమిది బాలురకు బాలికలకు కల్గి ఉన్నాయన్నారు. 400 సీట్లు బాలురకు 560 సీట్లు భర్తీ చేయనున్నారు. ప్రతిభ ఆధారంగానే సీట్లు భర్తీ చేయనున్నారు. బాలికలకు నార్పల, గోనబావి, డిహీరేహాల్, గుడిబండ, బుక్కపట్నం, టేకులోడు, నసనకోటలో బాలురకు కొనకొండ్ల, కుందుర్పి, లేపాక్షి, రేగాటిపల్లి, పేరూరు, రొద్దం-1, రొద్దం-2, గుండుమలలో కలిగి ఉన్న గురుకులాల్లో ప్రవేశానికి విద్యార్థులు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పేరు, పుట్టిన తేదీ, తండ్రి/సంరక్షకులు, మొబైల్ నెంబర్ తదితర ప్రాథమిక వివరాతోపాటు రూ.100 చెల్లించినట్లైతే జనరల్ నెంబర్ వస్తుందన్నారు. ఈ నెంబర్ ఆధారంగా వెబ్‌సైట్‌లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసే విధానంలో ఏమైనా సందేహాలున్నచో కార్యాలయపు పని వేళల్లో మీకు దగ్గరలోఉన్న సంబంధిత బిసి రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జిల్లా గ్రంథాలయ సంస్థలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్. ఉమాదేవి అధ్యక్షతన సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులకు సమాచార అవగాహన చట్టం-2005పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎ.హొన్నూరప్ప, జిల్లా అధ్యక్షులు, సమాచార హక్కు పరిరక్షణ సంఘం అనంతపురం వారు ప్రముఖ ర చయిత కంబదూరి షేక్ నబి రసూల్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, మానవతా కన్వీనర్, రక్తదాతల సంఘం, అలాగే ఎల్ఎం.మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ గ్రంథాలయాలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎ.హొన్నూరప్ప, నబిరసూల్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చేసిన గ్రంథాలయ ఉద్యోగులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొని విజయవంతం చేశారు.

# మంచి సినిమాతోనే గుర్తింపు

**- వెయ్ దరు వె య్ టీంతో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి**

**అనంతపురం అర్బన్, మార్చి 1 ప్రభాతవార్త**

మంచి సినిమాలతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం ఏర్పడుతాయని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం వెయ్ దరువెయ్ సినిమా హీరో సాయి శంకర్ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నివాసంలో కలిశారు. అనంతరం టీంతో కలిసి మాజీ శాసనసభ్యులు ప్రభాకర్‌చౌదరి చేతుల మీదుగా వీడియో లాంచ్ చేయించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ.. మంచి సినిమాలతో ఎప్పుడూ గుర్తింపు లభిస్తుందని, సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వెయ్‌దరువెయ్ టీం సభ్యులను అభినందించారు.

# కమ్మూరులో పోలియోపై అవగాహన కార్యక్రమం

**- విజయవంతం చేయండి : ఎంఈఓ సాయికృష్ణ**

**కూడేరు, మార్చి 1 ప్రభాతవార్త**



పోలియో చుక్కలపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రం సమీపంలోని కమ్మూరులో ఆదివారం మూడవ తేది జరిగే పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామం లో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో ఆశా వర్కర్లు, నర్సులు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో ఆశా వర్కర్లు, నర్సులు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. పోలియో అనేది చిన్న పిల్లల్లో వచ్చే ఒక అంగవైకల్య వ్యాధి అని దీనిని పారద్రోవా లంటే చిన్నచిన్న మందు చుక్కలుగా వేసుకుంటే సరిపోతుంది అని అన్నారు. ముఖ్యంగా ఐదు సంవత్సరాలలోపు చిన్న పిల్లలకు ఈ చుక్కలు వేయించా లని అన్నారు. ఇది చాలా ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం అని తప్పకుండా అందరూ పోలియో చుక్కల మందు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ చుక్కల మందు వలన చిన్న పిల్లల్లో పోలియో వ్యాధి రాకుండా నివారించవచ్చు అని తె లియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు ఉపాధ్యాయులు, నర్సులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డిఇఓ

**అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ 2024 నూతన క్యాలెండర్‌ను డిఇఓ వరలక్ష్మి చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. ఈ రెండు నెలలు విద్యార్థులకు, టీచర్లకు అత్యంత కీలక సమయమని, ఉపాధ్యాయులు అందరూ ఈ కాలాన్ని జాగ్రత్తగా వినియోగించుకుని విద్యార్థులను పరీక్షలవైపు నడిపించాలని సంఘాలు ఈ దిశగా ఉపాధ్యాయులంతా కృషి చేసేటట్లు చూడాలని ఇందులో నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ భాగస్వామికావాలని సూచించారు. ఈ సందర్భంగా డీఈఓకి నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ పక్షాన శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు భుక్యా జయరామ్‌నాయక్, జిల్లాప్రధాన కార్యదర్శి కాశి రవీంద్రబాబులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెండు జిల్లాల నాయకులు వెంకట్రాముడు న ఆయ, వేణు, రాజునాయక్, శరత్‌పోమర్, శ్రీరాములు, రమేష్‌నాయక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బండారు శ్రావణీశ్రీ కి అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు



శ్రావణీశ్రీని అభినందిస్తున్న బికెయస్ మండల నాయకులు

**బుక్కరాయసముద్రం మార్చి 1 ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గంలోని శింగనమల, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల,పుట్లూరు,యల్లనూరు మండలాలనుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు టికెట్ బండారు శ్రావణీశ్రీ కేటాయించడంతో టికెట్ ఖరారు అయిన తరువాత మెట్టమెదటి సారిగా అనంతపురం జిల్లాకు రావడంతో వారిని కలవ డానికి టిడిపి నాయకులు పెద్దఎత్తున అనంతపురం నగరంలోని అరవింద్‌నగర్ వారి నివాసానికి చేరుకొని వారికి పూలమాలలు, బొకెలతో అత్యంత గణంగ అభినందనలు తెలిపారు.నియోజకవర్గంలోని సొంతమండలం బుక్కరాయ సముద్రం మండలం కావడంతో టిడిపి నాయకులు,అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని వారికి గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ప్రతి కార్యకర్త గెలుపుకోసం సైనికులాగ పనిచేసి రాష్ట్రంలోనే శింగనమల నియోజకవర్గం అత్యంత మెజారిటీతో గెలుపొంది, చంద్రబాబునాయుడు కు బహుమతి అందజేద్దాం.కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసాకల్పించారు. బండారు శ్రావణీశ్రీని కలసినవారిలో బుక్కరాయ సముద్రం మండల టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి,దండువారిపల్లి ఆదినారాయణ, జొన్న రామయ్య, అగ్రహారం రాము,రమేష్,పొడరాళ్ళరవీంద్ర, ఓబులపతి, రామ క్రిష్ణారెడ్డి తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరి దృష్టి అనంతపురం వైపే

**- విజయవంతంగా శ్రీ సత్యసాయి స్టేట్ లెవెల్ జర్నలిస్టు క్రికెట్ యూనిటీ కప్**



ప్లేయర్లతో మచ్చా రామలింగారెడ్డి

**అనంతపురం, మార్చి 1 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలో జరుగుతున్న శ్రీ సత్యసాయి రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ యూనిటీ కప్ -2024 విజయవంతంగా నడుస్తుందని వచ్చిన ప్రతి జట్టుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి భోజనం సౌకర్యాలను కల్పిస్తూ ఎప్పటికప్పుడు చిన్నచిన్న సమస్యలు ఉన్న పరిష్కరిస్తున్న మచ్చా రామలింగారెడ్డి మరి వారి బృందానికి వివిధ జిల్లాల నుంచి వచ్చిన కెప్టెన్లు హర్షం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ల భాగంగా ఆర్డిటి ప్రధాన మైదానంలో సెమీ ఫైనల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. అందరిని ఒక వేదికపైకి తీసుకురావడానికి ఎంతో కృషజ చేశా మని అందరూ రావడంతో రాష్ట్రస్థాయి క్రికెట్‌టోర్నమెంట్ విజయవంతంగా నడుస్తుందని అన్నారు. సత్యసాయి జిల్లా, కడప రాజంపేట, వైజాగ్ కెప్టెన్లు మాట్లాడుతూ.. ఇలాంటి టోర్నమెంట్ ఏడాదికి రెండు నిర్వహించాలని దీంతో జర్నలిస్టులు అందరూ ఐక్యందగా ఉండటానికి అవకాశం ఉ ంటుందన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు పెట్టి అందరిని ఒక తాటిపైకి తీసుకురావడానికి విశేష కృషి చేసిన మచ్చా రామలింగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మరో సారి ఇలాంటి టోర్నమెంట్‌తో కలుపుకొని జర్నలిస్టుల ఐక్యతను నిరూపించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఖాన్, విజయ్, షకీర్, రఘు, శివ, త్యాగరాజు, శ్రీకాంత్, వాలి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామిలో అవినీతి పై ఎంపిడీఓకు పిర్యాదు



ఎంపీడిఓకు వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మికసంఘం నాయకులు

**బుక్కరాయసముద్రం మార్చి 1 ప్రభాతవార్త**

మండలంలోని పసులూరు,జంతులూరు,చెదుళ్ళ గ్రామాల్లో ఉపాది హామి పథకంలో జరిగిన అవినీతి పై సమగ్ర విచారణ జరిపించి చర్యలుతీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపిడిఓ శోభరాణి కి ఫిర్యాదుచేయడం జరిగింది.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ అదికార పార్టీనాయకులు ఉపాదిహామి పథకానికి తూట్లు పొడుస్తున్నారు. పనులకు పోకుండనే అదికారపార్టీ అండతో మస్టర్‌లో హాజరువేయించుకొని నిధులను ఖాచేస్తున్నారు.ఇప్పటివరకు పసులూరు గ్రామంలో రూ,3,04,961. చెదుళ్ళ గ్రామంలో రూ1,97,332. జంతులూరు గ్రామంలో 16,093 అక్రమాలను ఆధారాలతో ఎంపిడిఓ కు అందజేయడం జరిగిందన్నారు.2006న రెక్కల కష్టంమీద పనిచేసే కూలీలకు ఒక వరంలాంటిది.ఉపాధిహామిపథకం ఇందులో కూడ దొంగలు పడ్డారు. పనులు చేయకుండనే చేసినట్లు చేయించుకోవడం, యంత్రలతో పనులు చేయడం ఎప్పుడు పనులకు వెళ్లనివారుకూడ పనులకు పోయినట్లు మస్టర్ వేయించుకోవడం,నగదును వారి ఖాతాల్లో జమ చేసుకోవడం వంటివి వాటిపై విచారణచేపట్టాని వ్యవసాయకార్మిక సంఘం ప్రభుత్వన్ని డిమాండు చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయకార్మిసంఘం కార్యదర్శి కృష్ణమూర్తి, మండల కార్యదర్శి పుల్లయ్య, నెట్టికంటయ్య, వేణు గోపాల్, సంజీవరెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం



అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించినటువంటి ఆర్థిక అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక పదవినోధం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తులో జరిగే అన్ని పోటీల్లో ము ందుండి పాల్గొనాలని ఎల్డీఎం సత్యరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ఆర్ట్స కళాశాలలో ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపతి, వాణిజ్యం, నిర్వహణ శాస్త్ర విభాగం, కెనరా బ్యాంకు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆర్‌బిఐ నిర్దేశించినటువంటి ఆర్థిక అవగాహన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఆర్థిక పదవినోదం పోటీలలో పాల్దొగన్న విద్యార్థులకు శుక్రవారం బహుమతులను అందజేశారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రన్సిఇపాల్ డాక్టర్ కెసిఆర్ దివాకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య, నిర్వహణ శాస్త్ర విభాగాధిపతి లెఫ్టినెంట్ డా.జి.రంగనాథ్, డా.మల్లికార్జున, మురళీమాధవ్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక భద్రత కల్పించేందుకు పింఛన్లు పంపిణీ

**-మేయర్ మహమ్మద్ వసీం**



పింఛన్ల పంపిణీ చేస్తున్న మేయర్ తదితరులు

**అనంతపురం, మార్చి 01 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు సామాజిక భద్రత కల్పించేందుకే పింఛన్లు ప్రతి నెల మొదటి రోజున పంపిణీ చేస్తోందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేరొ ్కన్నారు. నగరంలోని 37,38 డివిజన్లలో ఆయన పర్యటించి పింఛన్ల పంపిణీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పంఛన్లను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. నగరంలో ప్రతి నెలా 23,622 మంది లబ్ధిదారులకు రూ.7,12,82,500 కోట్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతినెలా ఒకటవ తేదీన ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు అందజేసేలా అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రెడ్డి, సచివాల ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పంట నమోదు వివరాలను ఆర్‌బికేల బయట ఉంచాం

**-ఇంచార్జ్ ఏఓ పి.సోమశేఖర్**

**అనంతపురం రూరల్,మార్చి01ప్రభాతవార్త:**



పంట నమోదు వివరాలను రైతులకు అందజేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలంలోని 2023..24 రబీ సంబందించిన ఈ క్రాప్ పంట బుక్కింగ్ రైతుల వివరాలను మార్చి 01 నుంచి 3వ తేది వరకు గ్రామా ల్లోని ఆర్‌బికేలో ఉంచడం జరిగిందని ఆ వివరాలను రైతులు అందరూ తమ వివరాలను సరిచూసుకుని తమ అభ్యంతరాలను మార్చి 5వ తేదిలోపు గ్రామ రైతు భరోసాలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేస్తే ఆ వివరాలను సరిచేసి తుది జాబితాను మార్చి 8వ తేదిన ఆర్‌బికేలో ఉంచడం జరుగుతుందని ఇంచార్జ్ మండల వ్యవసాయశాఖ అధికారి పి.సోమశేఖర్ తెలిపారు.

# గృహ ప్రవేశ కార్యక్రమంలో వైకాపా నాయకులు

**అనంతపురం రూరల్,మార్చి01ప్రభాతవార్త:**



నూతన గృహ ప్రవేశానికి హజరైన వైకాపా నేతలు

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో కార్మికుడుగా పని చేస్తున్న చెన్నారెడ్డి వికలాంగుల కాలనీలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుక్ర వారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, పంచాయితీలోని వైకాపా నాయకులు వడ్డే సుధాకర్, కార్యకర్తలు, పంచాయితీ కార్మికులు,సచివాలయ సిబ్బంది,వలంటర్లీ హాజరై పంచాయితీ కార్మికుడు చెన్నారెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియాజేశారు.

# మానవత్వం చాటుకున్న వలెంటీర్ అలీమా



అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అబ్దుల్లాకు ఫించన్ అందజేస్తున్న వలంటరీ అలీమా

**అనంతపురం రూరల్,మార్చి01ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్‌కు చెందిన అబ్దుల్లా అనే వ్యక్తి ఆనారోగ్యంతో కెఎస్ఆర్ హాస్పిటల్ చేరి చికిత్స పొందుతున్న విషయంను తెలుసుకున్న గ్రామ వలంటరీ అలీమా హాస్పిటల్‌కు పోయి ఫించన్‌దారుడైన అబ్దుల్లాకు ప్రభుత్వం అందించే రూ.3వేలు ఫించన్‌ను ఆయనకు అందజేసి మానవత్వం చాటుకోవడంతో ఇటు ప్రజాప్రతినిధులు నాయకులు,అటు అధికారులు ఆమెను అభినందించడం జరిగింది.

# ఉపాధ్యాయ సమస్యలపై డిఈఓకు వినతి



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ రంగ సమస్యలపైన నేడు (శుక్రవారం) జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి కలవడం జరిగింది. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలులో దీర్ఘకాలిక వ్యాధులు చిన్న పిల్లల తల్లులు మినహాయించాలని అదే విధంగా స్పాట్ వాల్యూషన్‌కు 20 శాతం అదనంగా ఉ పాధ్యాయులు నియమించాలని వారిలో కూడా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాళ్లని మినహాయించాలని చాలా రోజులుగా ఉన్న మెడికల్ బిల్లులను సత్వరమే పరిష్కరించాలని పురపాలక నగర పాలక ఉపాధ్యాయుల సీనాటి జాబితాను తయారు చేయాలని కోరడమైంది.

కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రమణారెడ్డి, రామాంజినేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ సూర్య నారాయణ గౌడ్, సురేష్‌కుమార్, జిల్లా నాయకులు మహ్మద్ రఫీ, రాజశేఖర్, దివాకర్‌నాయుడు, మురళీకృష్ణ, ప్రభాకర్, మల్లికార్జున, విరుపాక్షిగౌడ్, కృష్ణమూర్తినాయుడు, సిపిఎస్ కన్వీనర్ రవి, రామాంజినేయులు, శ్రీ నివాసులు, బాబ్జి, నాయక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పంట రుణాలు సకాలంలో రెన్యువల్ చేసుకోండి

**నార్పల రూరల్, మార్చి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నార్పల రైతు సేవా సహకార సొసైటీ బ్యాంకులో పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని సొసైటీ సిఇఓ భవానిప్రసాద్‌రెడ్డి తెలిపారు. రైతులు ఈ నెల 30వతేదీలోపు వడ్డీ మాత్రమే చెల్లించి రుణాలు రెన్యువల్ చేసుకుంటే ప్రభుత్వ రాయతీలు వర్తిస్తాయన్నారు. సంఘ రికార్డులను కంప్యూటరీకరణ చేస్తున్నామని కావునా రైతులందరు తప్పకుండా ఒన్‌బి అడంగల్, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, రెండు ఫోటోలు సంఘ కార్యాలయంలో అందచేయాలని ఆయన తెలిపారు.

# డంపింగ్ యార్డులో చెలరేగిన మంటలు

**- అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది**

**- పరిశీలించిన ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్లు**



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్ తదితరులు

**అనంతపురం, మార్చి01 ప్రభాతవార్త**

స్థానిక గుత్తిరోడ్డులో వున్న డంపింగ్ (చెత్త నిల్వ) యార్డులో మంటలు చెలరేగడంతో తక్షణం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేసి సకాలంలో మంటలను అదుపులోకి తీసుకొచ్చి ఎలాంటి నష్టం వాటిల్లకుండా నగరపాలక సంస్థ యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఈ సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకోగా, శుక్రవారం సంఘటన స్థలానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ మేఘస్వరూప్, డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు, కార్పొరేటర్లు చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత పారిశుద్ధ్య విభాగం యంత్రాంగాన్ని వారు హెచ్చరించారు.

# విద్యాదీవెన కార్యక్రమంలో పాల్గొన్న ఆలూరు




విద్యాదీవెన విడుదల కార్యక్రమంలో సీఎం జగన్‌తో ఆలూరు సాంబశివారెడ్డి

**శింగనమల, మార్చి 1 ప్రభాతవార్త**

కృష్ణ జిల్లా పామరులో శుక్రవారం విద్యాదీవెన నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిలు, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**- సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి**



రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

**శింగనమల, మార్చి 1 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మశ్రీరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో తహిశల్దారు కార్లాయయంలో ఆయన ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శింగనమల గ్రామ పంచాయితీకి అర్హులైన 105 మంది మహిళలకు రిజిస్ట్రేషన్ ఇంటి పట్టాలు మంజూరు చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ గత ప్రభుత్వంలో అధికార పార్టీ నేతలు సిఫార్సు చేసిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవని, అయితే నేడు మధ్య వర్తులు, దళారులు ప్రమేయం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళల పేరిట ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్ .గన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శింగనమల ఎంపిటిసి-2 ఉమా, ఇన్‌చార్జ్ తహశీల్దారు ప్రకాష్‌రావు, సీనియర్ అసిస్టెంట్ వ ఎంకటరామిరెడ్డి, వైసీపీ నేతలు ఉల్లికల్లు వెంకట రాముడు, గ్రామ ఉప సర్పంచు లక్ష్మినారాయణరెడ్డి, ఆదెప్ప, మల్లికార్జునరెడ్డి, వైసీపీ యూత్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, ఆదిరెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న పోరాటాల్లో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొంత మంది కార్యకర్తలు అమరులయ్యారు. సిర్రా నాగేశ్వరరావు, తెల్లబండ్ల రవి, బండారు ప్రభాకర్, పొన్నాల సురేందర్, దామోదర్, మహేష్, భారతక్క, పెద్దాడ ప్రకాష్‌రావు, బండారు పోతలయ్య, రాజెల్లయ్య, కెసి లక్ష్మయ్య అమరులయ్యారు. ఆత్మ హత్య ప్రయత్నం చేసుకొని కొందరు, చివరి శ్వాస వరకు ఉద్యమంలోనే కొనసాగుతూ మరికొందరు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇలాంటి వారి త్యాగాల ఫలితంగానే సమీప భవిష్యత్తులో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో బండారు శంకర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్‌నాథ్, రాష్ట్ర ఉ పాధ్యక్షులు యల్లప్ప, గంగాధర్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాసి శీనా, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు

**శింగనమల, మార్చి 1 ప్రభాతవార్త**

శుక్రవారం జరిగిన ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ పరీక్షలకు ఆరు మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎగ్జామ్ సూపరింటెండెంట్ కె.ఎలిజిబిత్ తెలిపారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 56 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 50 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆమె తెలిపారు.

# ఇచ్చిన హామీలన్ని అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే

## - వైసీపీని ఆదరించి ఓటు వేయండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత




సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత ,చిన్నారితో ఆప్యాయంగా ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మార్చి 1 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 26వ డివిజన్‌లో ఇ ంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ మీనాక్షమ్మతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో నగర ప్రజలకు చేకూరిన లబ్ధి, నగరంలో జరిగిన అభివృద్ధిని వివరించే బ్రౌచర్లను అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఐవెస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో నిర్వహించిన సుదీర్ఘపాదయాత్రలో అన్ని వర్గా ల ప్రజలు కష్టాలు, ఇ బ్బందులను చూసి అధికారంలోకి రాగానే నవరత్నాలు పథకం ద్వారా ప్రజల కష్టాలను తీరుస్తానని భరోసా ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట మేరకు అధికారంలోకి రాగానే కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా 98 శాతం హామీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారన్నారు. వాలెంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటమే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సంక్షేమ అభివృద్ధి పాలన కొనసాగాలంటే మీ కళ్ల ముందు జరుగుతున్న అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో మరో సారి వైసీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, వైసీపీ నేతలు నాగార్జునరెడ్డి, చెన్నారెడ్డి, అలీఖాన్, రామకృష్ణ, వెంకటరెడ్డి, వలీ, షేఖావలి, లక్ష్మిదేవమ్మ, రమీజ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా సాగుతున్న జగన్ పాలన..!

## - మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకర్‌నారాయణ - తట్రకల్లు, ఎన్‌ఎన్‌పీ తండాలో రూ.18 లక్షల జెడ్పీ నిధులతో పైప్‌లైన్ పనులను భూమిపూజ



భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పార్లమెంటు సమన్వయకర్త మాలగుండ్ల శంకర్‌నారాయణ

**ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త**

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తు న్నారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ అనంతపురం పార్ల మెంటు సమన్వయకర్త, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయ ణ అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం తట్రకల్లు, ఎన్‌ఎన్‌పీ తండా గ్రామాల్లో జెడ్పీ నిధులు 18 లక్షల రూపాయలతో నూతన తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులకు శుక్రవారం వారు భూమి పూజచేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటిఎద్దడిని నివారించ డానికిగాను నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేపడుతున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడానికిగా ను పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ దేవిబాయి, సర్పంచులు మోనలిసా, కమలమ్మ, వైసీపీ నాయకులు వశికేరిరమేష్, సోమశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**ధర్మవరం, మార్చి 1 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మహిళలంతా టిడిపి వైపు చూస్తున్నారని, మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకునేందు కు సిద్ధంగా ఉన్నారని పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన తెలిపారు. ధర్మవరం పట్టణంలో రెండవ రోజు ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 38వ వార్డులోని కొత్తపేటలో ఆమె విస్తృతంగా పర్యటిం చారు. మహిళా కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ బాబుషూరిటీ-6కు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ అందులో పథకాల గురించి వివరించారు. కాలనీల్లో ఆమెకు ఘన స్వాగతం లభించింది. చాలా చోట్ల హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళళ వద్దకు వెళళ్ల ఆమె మినీ మేనిఫెస్టోను పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఈ పథకాలు కచ్చితంగా అమలు చేస్తారన్నారు. ముఖ్యంగా ప్రతి నెలా మహిళలకు 1500 ఆర్థిక సాయం, ప్రతియేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అలాగే ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం కింద ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ9.. తెలుగు దేశం పార్టీ పథకాలపై మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో మహిళల కోసం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిన ఘనత ఒక్క టీడీపీకే దక్కుతుందన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలబెట్టింది చంద్రబాబేనన్నారు. ముఖ్యంగా చేనేత వర్గాల పరిటాల శ్రీరామ్‌ను ఎమ్మెల్యేగా చేసుకునేందుకు సిద్ధంగా ఉ న్నారన్నారు. శ్రీరామ్ ఎమ్మెల్యే అవగానే తొలి ప్రధాన్యం చేనేతల ఆత్మహత్యల నివారణ, హ్యాండ్ లూమ్స్ పరిరక్షణ మీదనే దృష్టి పెడుతారని హామీ ఇచ్చారు. ఇప్పటికే శ్రీరామ్ దీనిపై ఒక ప్రణాళికతో ఉన్నారని, ఇందుకు సాయం చేసేందుకు నారా లోకేష్‌కూడా సిద్ధంగా ఉన్నారని పరిటాల జ్ఞాన తెలిపారు.

# జెఎన్‌టియుఏ న్యాక్-ఎ గ్రేడ్ గుర్తింపు

## - న్యాక్ గుర్తింపుపట్ల విసి హర్షం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియుఏ విసి శ్రీనివాసరావు

**అనంతపురం సిటీ, మార్చి 1 ప్రభాతవార్త**

జెఎన్‌టియుఏకి ప్రతిష్టాత్మక న్యాక్-ఎ గ్రేడ్ గుర్తింపును అందిస్తూ శుక్రవారం ఉత్తర్వులు లభించినట్లు జెఎన్‌టియుఏ విసి శ్రీనివాసరావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. జెఎన్‌టియుఏకి న్యాక్ ఎ గ్రేడ్ అందించారని పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ ఏర్పడి 80 సంవత్సరాలు ఏర్పడినప్పటికీ న్యాక్ గుర్తింపు కోసం తొలిసారిగా ప్రయత్నాలు చేపట్టారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల నుంచి వివిధ దశలలో న్యాక్ గుర్తింపునకు అవసరమైన డాక్యుమెంటేషన్‌లను జెఎన్‌టియుఏ యంత్రాంగం న్యాక్‌కు అందిస్తూ వస్తోంది. అందులో భాగంగా ఇటీవల ఆరు మ ందితో కూడిన న్యాక్ బృందం జెఎన్‌టియుఏని సందర్శించి ఇక్కడ సౌకర్యాలు విద్యార్థులకు అందుతున్న విద్యా విధానం వంటి అన్ని అంశాలను పరిశీలించింది. పూర్తి స్థాయిలో న్యాక్ గుర్తింపునకు అవసరమైన అన్ని వసతులు ఉండటంతో ఏ గ్రేడ్ గుర్తింపును ఇస్తూ ఉత్తర్వులు అందించారు. న్యాక్ ఎ గ్రేడ్ గుర్తింపు వల్ల విద్యార్థులకు ఉన్నత స్కిల్ సెట్ ఇవ్వగలిగేందుకు దోహద పడుతుందన్నారు. న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపునకు కృషి చేసిన జెఎన్‌టియుఏ యంత్రాంగానికి డైరెక్టర్లకు, సిబ్బందికి ఈ సందర్భంగా విసి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశ్శారు. ఇదే స్ఫూర్తితోమరిన్ని వసతుల కల్పనకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తొలి ప్రయత్నంలోనే ఏ గ్రేడ్ లభించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చే అంశమన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పిఆర్ఓ రామశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంలో టిడిపికి విశేష ప్రజాదరణ....

## చంద్రబాబు చల్లని పాలన కోసం ప్రజలు ఎదురుచూపు....కాలవ శ్రీనివాసులు



ఎన్నికల ప్రచారం చేస్తున్న కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, మార్చి 01 ప్రభాతవార్త:**

రాయదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఎనలేని ఆదరణ, అభిమానం ప్రజల నుండి లభిస్తోందని రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన పట్టణ నాయకులతో కలిసి 2వ వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. మోసపూరిత నవరత్నాల పథకాలతో తాము వంచనకు గురయ్యామని టిడిపి సూపర్ సిక్స్ పథకాలు పేదలకు మేలు చేసేవిగా ఉన్నాయని వార్డులో పలువురు ప్రజలు ఆయనతో తెలిపారు. జగనన్నతోడు పథకంద్వారా చిన్నచిన్న వ్యాపారం చేసుకుంటున్న మహిళల కు ఆర్థిక సాయం చేస్తానని మాయమాటలతో కాలయాపన చేస్తున్నారని పలువురు మహిళలు కాలవతో ఆందోళన చెందారు. అరకొర సాయంచేసి, కొండంత ప్రచారాన్ని వైసిపి నాయకులు చేస్తున్నారన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు చల్లని పాలన కోసం జనం ఎదురు చూస్తున్నారని కాలవ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ ప్రవీణ్, బజార్ అశోక్‌బాబు, బండి భారతి, పూజారి శివ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ కడ్డిపూడి మహబూబ్‌బాషా, జీలాన్, ఉస్మాన్, హమీద్, డాక్టర్ చెన్నవీర, వెంకటస్వామి, వడ్డే శీన, మంత శీనా, పైతోట ఆంజి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్‌ఎంఈ సర్వేకు సహకరించాలి

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 1 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారం తో కేంద్ర ప్రభుత్వం ర్యాంపు స్కీమ్ ద్వారా రాష్ట్రంలోను ఎంఎస్ఎం ఈ ఏకీకృత పోర్టల్‌ను ప్రారంభించడం జరిగిం దని, ర్యాంప్‌లోని ఒక అంశమైన ఎంఎస్ఎం ఈ ఫార్మలైజేషన్‌లో భాగంగా ప్రభుత్వం పరిశ్రమల శాఖకు సర్వే నిర్వహిస్తోందని, ఎంఎస్‌ఎంఈ సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో ఏపి ఎంఎస్‌ఎంఈ వన్‌పోర్టల్‌ను జిల్లాలోని పరి శ్రమలకు అనుసంధానం చేయడం కోసం ఎంఎస్‌ఎంఈ సర్వేను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఈ సర్వే ద్వారా తయారీ, సేవ మరియు వాణిజ్యరంగంలోని అన్ని ఎంఎస్‌ఎంఈలను సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చి ఏపి ఎంఎస్‌ఎంఈ వన్‌పోర్టల్‌కు అనుబంధానం ద్వారా ఎంఎస్‌ఎంఈల డేటా బేస్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 1 నుండి 20వతేదీ వరకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్‌ఎంఈలకు అందించే పథకాలు, బ్యాంకు రుణాలు సులభంగా పొందడం, ఆలస్యమైన చెల్లింపులను డిలేయ్డ్ పేమెట్ సమాధాన పోర్టల్ అనుసంధానం చేయడం వంటి ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఎంఎస్‌ఎంఈలకు చేయూతనిచ్చే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ర్యాంపు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ నాగరాజరావు, ప్యాప్సి ప్రెసిడెంట్ శేషాంజనేయులు, ప్యాప్సి య ప్రతినిధి నాగరాజు, పరిశ్రమలశాఖ ఏడి రాజశేఖర్‌రెడ్డి, ఎల్‌డిఎం సత్యరాజ్, ఎస్ఆర్ డ్రిప్ ఫైఫ్ ఇండస్ట్రీ యజమాని నాగేశ్వర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార భద్రతకు పెద్దపీట

## -జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మార్చి 1 ప్రభాతవార్త**



రాగిపిండి అందచేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

పౌష్టికాహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి పేర్కొన్నారు. శుక్రవారం అనంత పురం నగరంలోని సూర్యనగర్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థలో రాగిపిండి పంపిణీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో పౌష్టికాహా రమైన బియ్యంతో పాటు రాగులు, జొన్నలు, ఫోర్టిఫైడ్ గోధుమపిండి సరఫరా చేయబడుతోందన్నారు. ప్రభుత్వం రాగి పిండి ప్యాకెట్ల రూపంలో 11 రూపాయలకే అందుబాటులోకి తెస్తోందన్నారు. మార్చి 1 నుండి ప్రభుత్వం రెగ్యులర్ పిడిఎస్ కింద వున్న బియ్యం కార్డుదారులందరికి ఒక కిలో బియ్యానికి బదులుగా రాగిపిండిని కిలో 11 రూపాయలకే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాకు 6,67,268 కిలోల రాగిపిండిని కేటాయించడం జరిగిందని అనంతపురం అర్బన్ మండలానికి 58,356 కిలోలు, అనంతపురం రూరల్‌కు 41,842 కిలోల రాగిపిండిని కేటాయించ డం జరిగిందన్నారు. ఈ రాగిపిండిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఓ శోభారాణి, సిఎస్‌డిటి దుర్గాప్రసాద్, కార్డుదారులు పాల్గొన్నారు.

# బై జ్యూస్ ట్యాబుల రవాణా పేరుతో అక్రమ వసూళ్లు...!

**మొదటిపేజి తరువాయి...**

**అక్రమ వసూళ్లపై విచారణకు ఆదేశించిన డీఈవో :** ఓ ఎంఈవో బైజ్యూస్ ట్యాబుల రవాణా పేరుతో హెచ్ఎంల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నరనే విషయం డీఈవో బి.వరలక్ష్మి దృష్టికి వెళ్ళడంతో దీనిపై విచారణ చేసి నివేదిక అందజేయాలని గుత్తి డీవైఈవో శ్రీదేవిని ఆదేశించినట్లు డీఈవో వార్తకు తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**డీఈవో ఆదేశాలతో విచారణ చేస్తున్నాముః గుత్తి డీవైఈవో శ్రీదేవి :** ఓ ఎంఈవో బైజ్యూస్ ట్యాబుల రవాణా పేరుతో హెచ్ఎంల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నరనే విషయంపై డీఈవో ఆదేశాలతో హెచ్ఎంలతోఓ విచారణ చేస్తున్నామని, విచారణ నివేదికను రెండు రోజుల్లో డీఈవోకు అందజేస్తాము.

# ఎపిటిఎఫ్ ధర్నాకు మద్దతు ఇచ్చిన అమిలినేని సురేంద్రబాబు

**మొదటిపేజి తరువాయి...** ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు కె.నరేష్, జిల్లా జీవో కమిటీ కన్వీనర్ బాల రామ్మోహన్, జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ పి.రవికుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు కె.రవి, హరిహరనాథ్, ప్రత్యేక ఆహ్వానితులు నాగరాజు, బాలా ప్రసాద్, చె క్కేతిప్పేస్వామి, సంగప్ప, సంగప్ప ఆచారి, వీరాంజినేయులు, ఈరప్ప, ఈరన్న, జగదీష్, కృష్ణ, సీనియర్ నాయకులు ఎరిస్వామి, సంపత్‌కుమార్, మంజునాథ్, శ్రీనివాసులు, గురుమూర్తి, మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది టిడిపి-జనసేన ప్రభుత్వమే

## - ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**విడపనకల్లు, మార్చి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభించింది. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఆడబిడ్డకు 15 వేల రూపాయలు, చదువుకునే పిల్లలకు ఏడాదికి 1500 రూపాయలు, యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందిస్తామని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో చదువుతున్న ప్రతి బిడ్డకు ప్రతి ఏటా 15 వేల రూపాయలు, దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ప్రతాప్‌నాయుడు, మండల కన్వీనర్ బీడీ మారయ్య, పార్లమెంట్ కన్వీనర్ హనుమంతు, సినిమా రామాంజినేయులు, సర్పంచు చంద్ర, జయరాముడు, రామాంజినేయులు, సుంకన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయిబ్రాహ్మణులకు అండగా ఉంటాం

## -ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



సిసి రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు టౌన్, మార్చి 1 ప్రభాతవార్త**

నాయిబ్రాహ్మణులకు అండగా వుంటామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 37వవార్డు మోదినాబాద్ నాయిబ్రాహ్మణ కాలనీలో 24 లక్షల వ్యయంతో నూతనంగా సిసి రోడ్డుకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నాయిబ్రాహ్మణుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని వైసిపి నెరవేరుస్తూ వస్తోందన్నారు. ప్రస్తుతం సిసి రోడ్డును త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అలాగే ఇటువైపు నాయిబ్రాహ్మణుల కాలనీ నుండి అవతల కాలనీకి శాశ్వత పరిష్కారంగా అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో కూడా తమ పార్టీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో వున్న సమస్య పరిష్కారం కావడంతో నాయిబ్రాహ్మణులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి ఆయనను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, మాజీ మున్సిపల్‌చైర్మన్లు రామలింగప్ప, జింకల రామాంజినేయులు, పార్టీ పట్టణాధ్యక్షులు సుంకప్ప, వార్డు ఇన్‌చార్జ్ పరశురాముడు, కౌన్సిలర్లు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాము

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం, మార్చి 1 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, నవరత్నాల పేరిటన వచ్చిన సంక్షేమ పథకాలను అర్హత గల వారందరికీ కూడా విధిగా అందించామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ.. భారీ మెజార్టీనే లక్ష్యంగా చేసుకొని అందరూ బ ఆధ్యతగా పనిచేయాలని తెలిపారు. అంతేకాకుండా సమన్వయంతో పనిచేసే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏ రాష్ట్రం చేయని సంక్షేమ పథకాలను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిచేస్తున్నాడని ప్రతిబూత్ కమిటీ సభ్యులు గ్రామ స్థాయి నాయకులు వైఎస్ఆర్‌సిపి అనుబంధ సంఘాల నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు కూడా చేయని అభివృద్ధి పనులను తాను చేసి చూపించానని తె లిపారు. నియోజకవర్గంలో రూ.5,677 కోట్లతో అభివృద్ధి పనులు చేశానని, అంతేకాకుండా నియోజకవర్గంలో 1,04,305 కుటుంబాలు ఉంటే వాటిలో 97.244కుటుంబాలకు అంటే 93 శావతము వరకు ఇళ్లకు రూ.3.024 కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు. సంక్షేమము అభజవృద్ధిని రెండు కల్లుగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ముఖ్యంగా వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో పేద కుటుంబాలలో జీవన ప్రమాణాలు కూడా పెరగడం జరిగిందని వారి కళ్లల్లో ఆనందాన్ని కూడా తాను చూస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా తాను ఎమ్మెల్యేగా ధర్మవరం వచ్చినప్పటి నుంచి గ్రామాలలో ఫ్యాక్షన్ రూపుమాపడం జరిగిందన్నారు. కేవలం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది బూత్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# యాదృచ్ఛికమా.. అనంత ప్రతిష్ట తగ్గించే ప్రయత్నమా



డంప్ యార్డులో ఎగసి పడుతున్న మంటలు

**మొదటిపేజి తరువాయి...** ఆ ప్రాంత వాసులు పేర్కొంటున్నారు. నీటి సరఫరా చేసే మోటార్లు రెండు చెడిపోయే దాకా వాటిపై దృష్టి కేంద్రీకరించకపోవడం, డంపింగ్‌యార్డులో పెద్ద ఎత్తున మంటలు రావడం రెండు ఘటనల వెనుక ఉద్దేశ్య పూర్వకంగా ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి ప్రతిష్ట దెబ్బతీసే ప్రయత్నం జరిగిందన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. 56 నెలల పాలనలో అనంతపురం నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి రూ.1045 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలతోపాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారు. కోవిడ్ వంటి విపత్తులో తన వయస్సును సైతం లెక్క చేయకుండా స్వయంగా ఐసియు వార్డులో పర్యటించి ప్రజల్లో భరోసా కల్పించారు. ఇటీవల వరదల సమయంలో నగరంలోని పలు కాలనీల్లో నీరు చేరిన ప్పుడు వరద నీరు తగ్గే వరకు స్వయంగా ఆ ప్రాంతాల్లోనే పర్యటించి ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు. వీటితోపాటు నిరంతరం ప్రజల్లో ఉంటూ మచ్చలేని నేతగా ప్రజల నుంచి మన్ననలు పొందారు. అధిష్టానంఆశీస్సులతో మరోమారు ఎమ్మెల్యే గా పోటీ చేసే సంకల్పంతో ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికీ వైసీపీ కార్యక్రమాన్ని విస్తృతంగా పర్యటిస్తూ 56 నెలల పాలనలో జరిగిన అభజవృద్ధి, సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేస్తూ ప్రజల్లో మమేకమవుతున్నారు. ఇంటింటికీ వైసీపీ కార్యక్రమాన్ని కూడా ప్రజలనుంచి అనూహ్యస్పందన లభిస్తుండటంతో, అభివృద్ధినిచేశారు. సంక్షేమాన్ని అందిస్తున్నారు మరోమారు మీకే ఓటు వేస్తామని ప్రజల మద్దతు కూడా ఎమ్మెల్యేకు లభిస్తున్న తరుణంలో ఆయన ప్రతిష్టను దెబ్బతీసేలా నీటి సమస్య, డంపింగ్‌యార్డు అగ్నికి ఆహుతి వంటి కుట్రలు చేశారా అన్న సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే డంపింగ్ యార్డు ఘటనపై పూర్తి స్థాయిలో విచారించాలని అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిన నేపథ్యంలో వాస్తవాలు వెలుగు చూసే అవకాశం కనిపిస్తోంది. ఏది ఏమైనా రెండు ఘటనల్లో ఒకదానికి ఒకటి సంబంధం ఉందా, వీటి వె నుక ఎవరైనా ఉన్నారా అ న్న సందేహాలు ప్రజల నుంచి వ్యక్తం అవుతున్నాయి.